తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 181 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 9 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## రాజకీయాల్లో కోట్లు లేనిదే ఓట్లు రావు..

VOTE

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

- పార్టీ మారితే వచ్చిన పదవికి సైతం రాజీనామా చేయాలి
- సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాలతో ప్రజలకు ప్రయోజనం
- ఫిరాయింపుల చట్టాలను సవరించడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు
- సంచలన వాఖ్యలు చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కోట్లు లేనిదే ఓట్లు రావనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓ వ్యక్తి పార్టీ మారితే ఆ పార్టీలో వుండగా వచ్చిన పదవికి సైతం రాజీనామా చేయాలని ఆయన అన్నారు. యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం వుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాల వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని

మిగతా 2 లో



## బహుజనులకు ముఖ్యమంత్రి పీఠం దక్కాలి


- జీవో నెం.3ను పునరుద్ధరించాలి
- పోడు భూములకు పట్టాలివ్వాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): రాబోయే ఎన్నికల్లో అగ్రకుల ఆధిపత్య పార్టీలను ఓడించి బహుజనులను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలనే ఏకైక లక్ష్యంతో బీఎస్పీ నిరంతరం పోరాడుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో

మిగతా 2 లో

## సమాచార శాఖలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులకు మోక్షం

ఖాళీగా ఉన్న 88 పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ



2 లో

## ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి వారసులను తయారు చేస్తున్నా

మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి



.. వివరాలు 2లో

## ఏటూర్ నాగారం కొత్త రెవిన్యూ డివిజన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ



- డివిజన్ ఏర్పాటుపై అభ్యంతరాలు 15 రోజుల్లోగా అందజేయాలి
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

.. వివరాలు 2లో

## ఎరుకల సంక్షేమం కోసం తెలంగాణ సర్కార్ కొత్త పథకం

- రూ.60 కోట్ల నిధులతో ఎరుకల సాధికారత పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం
- పందుల పెంపకం సొసైటీలకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన కేసీఆర్ సర్కార్





తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాబోవు వారం పది రోజుల్లో తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ తో పాటు ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ లు ఓటర్ దేవు ఆకట్టుకునేందుకు నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. భారీ హామీల వర్షాన్ని కురిపిస్తూ వస్తున్నారు. గతంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా నిస్తూ ఆర్థిక పథకాలను తీసుకవచ్చిన తెలంగాణ సర్కార్ తాజా మరో నూతన పథకాన్ని అమలు చేయనున్నది.

మిగతా 2 లో



2 లో..

## టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

## కాంగ్రెస్ వార్ రూమ్ వద్ద ఓయూ విద్యార్థి నేతల నిరసన

యువతకు టిక్కెట్లు కేటాయించాలని ఓయూ విద్యార్థి జేసీ డిమాండ్

2 లో..



## దళితబంధు కోసం లంచం అడిగితే బట్టలూడదీయిస్తా

- సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ చేరాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



.. వివరాలు 2లో

# రాజకీయాల్లో కోట్లు లేనిదే ఓట్లు రావు

## మొదటి పేజీ తరువాయి

ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో రాణించడానికి బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదని నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేయాలని వెంకయ్య నాయుడు తెలిపారు. ఇదిలావుండగా జమిలి ఎన్నికలపై వెంకయ్య నాయుడు ఇటీవల తన స్పందనను తెలియజేశారు. ఇండియా పేరును భారత్ గా మార్చడంలో తప్పేమీ లేదనీ, దేశాన్ని ఎప్పటి నుంచో భారత్ అని పిలుస్తున్నారని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు. అయితే పార్లమెంటులో సమగ్రంగా చర్చించి, అన్ని రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన తర్వాత ఈ రెండు నిర్ణయాలను అమలు చేయాలని ఆయన అన్నారు. భద్రతా బలగాల మోహరింపు, ఇతరత్రా అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. తరచూ ఎన్నికలు జరగడం వల్ల దేశంలో అభివృద్ధి కుంటుపడుతుందనీ, ఒకే దేశం-ఒకే ఎన్నికలు ఆలోచనకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మద్దతు పలికారు. పలువురు విలేకరుల బృందంతో అనధికారిక చాట్ లో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ఈ పేర్లను ప్రస్తావించినందున ఇండియా,



భారత్ పరస్పరం మార్చుకోదగినవని అన్నారు. దేశంలో 1971 వరకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయనీ, కానీ ఆ తర్వాత 1972లో జరిగిన ముందస్తు ఎన్నికల వల్ల ఈ చక్రం దెబ్బతిందని గుర్తు చేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, లా కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘం ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేశాయని గుర్తుచేశారు. సాధారణ ప్రజలు కూడా ఈ ప్రతిపాదనను స్వాగతించారని తెలిపారు. భద్రతా బలగాల మోహరింపు, ఇతరత్రా అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, లా కమిషన్, ఎలక్షన్ కమిషన్ సిఫారసుల మేరకే నడుచుకోవాలని వ్యక్తిగతంగా తాను భావిస్తున్నానని అన్నారు. లోక్ సభ, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని అన్నారు. రాజకీయ నాయకులు తమ విధేయతను మార్చుకునే ధోరణిని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ఉన్న ఫిరాయింపుల నిరోధక చట్టాలను సవరించడం ద్వారా ఫిరాయింపుల సమస్యను పరిష్కరించవచ్చు. ఒక పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన తర్వాత మరో పార్టీలో చేరాలనుకుంటే ముందుగా తాను ఎన్నుకున్న పదవికి రాజీనామా చేయాలని అన్నారు.

## ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి వారసులను తయారు చేస్తున్నా

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రజలను చైతన్యవంతులను చేయడానికి తన వారసులను తయారు చేస్తున్నానని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి చెప్పారు. ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉచిత కరెంట్ ను మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జున సాగర్, మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాల నుండి జానారెడ్డి ఇద్దరు కుమారులు టిక్కెట్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. నాగార్జునసాగర్ నుండి రఘువీర్, మిర్యాలగూడ నుండి జయవీర్ ధరఖాస్తు చేసుకున్నారు. అయితే 2024 లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జానారెడ్డి పోటీ చేసే అవకాశం ఉంది. తాను పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని జానారెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన నోముల నరసింహయ్య చేతిలో జానారెడ్డి ఓడిపోయాడు. ఆ తర్వాత అనారోగ్య కారణాలతో నోముల నరసింహయ్య ఓటమి పాలయ్యాడు. దీంతో నాగార్జునసాగర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో జానారెడ్డి మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగాడు. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నోముల నరసింహయ్య తనయుడు భగత్ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో జానారెడ్డిపై నోముల నరసింహయ్య తనయుడు భగత్ విజయం సాధించారు. వచ్చే ఎన్నికల్లో నాగార్జున సాగర్ నుండి జానారెడ్డి తనయుడు పోటీ చేసే అవకాశం ఉంది.

## ఏటూర్ నాగారం కొత్త రెవిన్యూ డివిజన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ



ములుగు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఏటూర్ నాగారం కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై గెజిట్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొత్త రెవిన్యూ డివిజన్ ఏటూర్ నాగారంను ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 363/2023, తేది.07.10.2023 జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషల్లో విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏటూరు నాగారం కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉన్నట్లయితే ఇంగ్లీషు లేదా తెలుగు భాషల్లో లిఖిత పూర్వకంగా 15 రోజుల్లోగా నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ గెజిట్ నోటిఫికేషన్ ను అన్ని జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రచురించాల్సిందిగా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో బస్‌భవన్‌లో ఆర్టీసీ నూతన ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. టీఎస్ఆర్టీసీ నూతన ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్‌లోని తన ఛాంబర్‌లో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఛైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడారు. అనుభవజ్ఞులైన ఎండీ సజ్జనార్ నేతృత్వంలో టీఎస్ఆర్టీసీ అన్ని విభాగాల్లో దూసుకుపోతోందని అన్నారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి సంస్థ ఎండీ వీసీ సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. అయితే జనగామ ఎమ్మెల్యే టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి కాకుండా పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ముత్తిరెడ్డిని బుజ్జగించడానికి ఆర్టీసీ ఛైర్మన్ పదవిని ఆయనకు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి కేసీఆర్ నలుగురు నేతలకు నామినేటెడ్ పదవులు అప్పగించిన విషయం విధితమే. టికెట్లు ఇవ్వని ఇద్దరు ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్యకు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టారు. కాంగ్రెస్‌ను వీడి బుధవారం బీఆర్ఎస్‌లో చేరిన నందికంటి శ్రీధర్‌తో పాటు ఇటీవల పార్టీలో చేరిన ఉప్పల వెంకటేశ్ గుప్తాకు కూడా నామినేటెడ్ పోస్టులు కేటాయించారు. రాష్ట్ర రైతుబంధు సమితి ఛైర్మన్‌గా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆర్టీసీ ఛైర్మన్‌గా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని నియమించారు. మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్‌గా ఉప్పల వెంకటేశ్ గుప్తాను, ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నందికంటి శ్రీధర్‌లను నియమించారు. ఈ మేరకు నలుగురికి పదవులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా వీరంతా రెండేళ్ల పాటు పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కేసీఆర్ ది వందేళ్ల ముందు చూపు...

**హైదరాబాద్ నగరాభివృద్ధికి కారణం అదే: కేటీఆర్**

**కేసీఆర్ వల్లే హైదరాబాద్ విశ్వనగరం అయిందన్న కేటీఆర్**

**తమ ప్రభుత్వ సమగ్ర అభివృద్ధి వ్యూహం పనిచేస్తోందని వెల్లడి**

**ముమ్మందు హైదరాబాదులో మరింత అభివృద్ధి కనిపిస్తుందని స్పష్టీకరణ**



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి కేటీఆర్ ఎక్స్ లో ఆసక్తికరంగా స్పందించారు. నాలుగు వందల ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్ సీఎం కేసీఆర్ వల్లే విశ్వనగరంగా రూపాంతరం చెందిందని తెలిపారు. కేసీఆర్ ది వందేళ్ల ముందు చూపు అని, ఆయన తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు హైదరాబాద్ నగర గతిని మార్చివేశాయని వివరించారు. మెట్రో రైలు, రహదారి వ్యవస్థలో మార్పులు, పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాల కల్పన, హరితహారం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే వాతావరణం వంటి అంశాలతో హైదరాబాద్ నగరం తెలంగాణ హృదయ స్పందనగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో లేని అభివృద్ధి ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కనిపిస్తోందని, గత తొమ్మిదేళ్లలో దేశంలో మరే నగరం ఇంత అభివృద్ధిని సాధించలేకపోయిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర అభివృద్ధి వ్యూహమే అందుకు కారణమని, ముమ్మందు ఇంకా అభివృద్ధిని చూపిస్తామని స్పష్టం చేశారు. ఇదే మన తెలంగాణ... కేసీఆర్ మన నాయకుడు అంటూ కేటీఆర్ నినదించారు.

## బహుజనులకు ముఖ్యమంత్రి పీఠం దక్కాలి

### మొదటి పేజీ తరువాయి

గిరిజన శక్తి అధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ట్రైబల్ డిక్లరేషన్ రాష్ట్ర స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలకు రాజ్యాధికారం దక్కేంతవరకు పేద ప్రజల పక్షాన బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆధిపత్య పార్టీలు పెట్టే ప్రలోభాలకులోనై ఓట్లను అమ్ముకోవద్దన్నారు. రాష్ట్రంలో ఒక్క శాతం జనాభా కూడా లేని వెలమలకు 16 అసెంబ్లీ సీట్లు, నాలుగు శాతం జనాభాలేని రెడ్లకు 48 అసెంబ్లీ సీట్లు ఎలా కేటాయిస్తారని ఆధిపత్య పార్టీలను ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు, ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పించే జీవో నెం.3 ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించడాన్ని తప్పుబట్టారు. అటవీ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులతో పాటు, భూమిలేని అన్ని వర్గాల పేదలకు పట్టాలు కల్పించాలన్నారు. జీవో నెం.3 పునరుద్ధరన కోసం గిరిజన ఎంపీ,ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎంపీ, ఎమ్మెల్యేల వెనుక అదృష్టశక్తులు ఉన్నాయన్న ఆయన కేసీఆర్ అనుమతి లేకుండా ఎస్సీ, ఎస్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడే పరిస్థితి లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో గిరిజన డిక్లరేషన్ ను ప్రతి తండాలో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డా.ఎం.వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర అధ్యక్షులు కొర్ర శరత్ నాయక్, ప్రకాష్ రాథోడ్, ప్రో.మంగు నాయక్, తుటా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రో.రాజీవ్ పడియా, తెగా నాయకులు రామచందర్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంక్షేమం కోసం తెలంగాణ సర్కార్ కొత్త పథకం

### మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే రైతుల కోసం రైతు బంధు, యాదవ సోదరులకు గొర్రెల యూనిట్ల పంపిణీ, గంగపుత్రులకు చేప పిల్లల పంపిణీ, దళితుల కోసం దళిత బంధు, వెనుకబడిన కులాలు, చేతివృత్తులవారికి చేయూతనందించేందుకు బీసీ బంధు, ముస్లింలకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఎరుకల సంక్షేమం కోసం తెలంగాణ సర్కార్ కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. రూ.60 కోట్ల నిధులతో ఎరుకల సాధికారత పథకాన్ని ప్రకటించింది. అయితే ఈ పథకాన్ని ట్రైకార్ ద్వారా అమలు చేయనున్నది. పందుల పెంపకం సొసైటీలకు ఆర్థిక సాయం అందించాలని కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. పందుల పెంపకం, స్లాటర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలకు, రవాణా, ఫోర్క్ రిటైల్ మార్కెట్ల ఏర్పాటు కోసం ఆర్థిక సాయం చేయాలని భావిస్తోంది. ఇందుకోసం ఒక్కో యూనిట్‌కు రూ.30లక్షల వరకు అందించనున్నది. ఇందులో 50శాతం రాయితీ కాగా 40శాతం బ్యాంకు రుణం, మరో పదిశాతం 10శాతం లబ్ధిదారులు భరించాల్సి ఉంటుంది. జిల్లాస్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ పని చేస్తుంది. ఎస్టీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో కమిటీ రాష్ట్రస్థాయిలో పథకం అమలు తీరును పర్యవేక్షించనున్నది.

## దళితబంధు కోసం లంచం అడిగితే బట్టలూడదీయిస్తా

జనగామ, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): దళితబంధు కోసం ఎవరైన లంచం అడిగితే వారిని బట్టలూడదీయిస్తాయని హెచ్చరించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ చేరాలని ఆకాంక్షించారు. అయితే దళితబంధు, గృహలక్ష్మీ వంటి పథకాలు రావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని కొందరు లబ్ధిదారుల వద్ద డిమాండ్ చేస్తున్నారని కడియం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ పథకానికి రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన పనిలేదని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఎవరైనా లండం డిమాండ్ చేస్తే తనకు చెప్పాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలపై సీరియస్ అయ్యారు. దళితబంధు పథకం విషయంలో కొందరు ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు రూ.3 లక్షల వరకు వసూలు చేశారని ఆరోపించారు. వసూళ్లకు పాల్పడ్డ ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద వుందని కేసీఆర్ పేర్కొన్నారు. ఇది తన చివరి వార్నింగ్ అని మళ్లీ వసూళ్లకు పాల్పడితే టికెట్ దక్కదని, పార్టీ నుంచి వెళ్లిపోవడమేనని ముఖ్యమంత్రి హెచ్చరించారు. మీ అనుచరులు తీసుకున్నా మీదే బాధ్యతని ఆయన హెచ్చరించారు. అయినప్పటికీ ఈ పరిస్థితిలో ఎలాంటి మార్పులు రావడం లేదు.

## కాంగ్రెస్ వార్ రూమ్ వద్ద ఓయూ విద్యార్థి నేతల నిరసన

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగుతున్న వార్ రూమ్ బయట ఆదివారం ఓయూ విద్యార్థి సంఘం నేతలు నిరసనకు దిగారు. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కోసం కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఢిల్లీలో సమావేశమైంది. టిక్కెట్లను ఆశిస్తున్న నేతలు కొందరు న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు న్యూఢిల్లీకి చేరుకున్నారు. రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన మేరకు యువతకు టిక్కెట్లు కేటాయించాలని ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు కోరుతున్నారు. అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేసి కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి జాబితాను పంపనున్నారు.ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల జాబితాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికల సమయంలో ఓయూ విద్యార్థి జేఏసీకి టిక్కెట్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ దఫానైనా తమకిచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతున్నారు. ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని భావిస్తుంది. యూత్ కాంగ్రెస్, మహిళా, బీసీ, కమ్మ సామాజిక వర్గాల నుండి టిక్కెట్ల కోసం డిమాండ్లు నెలకొన్నాయి. మరో వైపు గెలుపు గుర్రాలనే అభ్యర్థులుగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. సర్వేలో గెలుపు అవకాశాలపై ఉన్న అభ్యర్థులకే టిక్కెట్టును కేటాయించనున్నారు. రానున్న వారం రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం ఉందనే ప్రచారం సాగుతుంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే నాటికి అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని భావిస్తుంది. ఈ మేరకు ఇవాళ స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అభ్యర్థుల జాబితాను ఖరారు చేయాలని రాష్ట్ర నేతలు బావిస్తున్నారు. ఇప్పటికే 45 మంది అభ్యర్థుల జాబితాను ఖరారు చేసింది. మరో వైపు 70 స్థానాల్లో వడపోత పూర్తైంది. ఇతర పార్టీల నుండి వచ్చిన అభ్యర్థులకు టిక్కెట్ల కేటాయింపుతో పాటు గెలుపు గుర్రాలకు టిక్కెట్ల కేటాయింపు విషయాన్ని చర్చించనున్నారు.

## సమాచార శాఖలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులకు మోక్షం

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): సమాచార శాఖలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులకు మోక్షం కలిగింది. పోస్టుల భర్తీకీ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1384ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 88 పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనుంది. తెలంగాణలోని 33 జిల్లాలకు గాను ప్రతి జిల్లాకు ఒక సహాయ పౌర సంబంధాల అధికారి, ఇద్దరు పబ్లిసిటీ అసిస్టెంట్లను నియమించనున్నారు. హైదరాబాద్‌లోని కమిషనరేట్‌లో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయనున్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సమాచార పౌర సంబంధాల శాఖలో పోస్టులు భర్తీ చేయడం ఇదే తొలిసారి.